

ఫోన్ రింగయింది

లత మాట్లాడుతోంది

"చిరంజీవీ' వెంటనే బయలుదేరి రావాలి నువ్వు"

టైం చూశాను నాలుగయింది

"ఆఫీసు నుండి బయటపడాలంటే, ఇంకా గంటుంది, తర్వాత వెంటనే వస్తాను, కథ ఏమిటీ?"

"నువ్వు కథకుడివి నీకు నేనేం చెప్ప గలను?"

సర, శంకరం కూడా యింట్లోన వుంటాడుగా?"

ఒక్క క్షణం తర్వాత లత గొంతు వినపడింది

"శంకరం గూర్చే నువ్వు వినాలి తప్పకుండా రావాలి నువ్వు, వుంటు న్నాను "

ఫోన్ పెట్టేసిన శబ్దం స్పష్టంగా విన పడింది ఫోన్ పెట్టేశాను సిగరెట్ వెలిగించాను

సాయంత్రం టెన్-ట్వంటీస్ స్టేక్ వుంది తర్వాత కాక్ టైల్ పార్టీ వుంది జానకి వూళ్ళో లేదు కాబట్టి, పడక సుందరి ప్లాట్ లో వెయ్యొచ్చు యివన్నీ వదిలేసుకొని లత దగ్గరకు వెళ్ళాలి వెళ్ళి?

శంకర్ ఉత్త మఫ్ వాడి-వాడి పెళ్లాం తగువు నేను తీర్చాలి

శంకరం, నేను చిన్నప్పటి నుండీ కలిసి చదువుకొన్నాం వాడికి జీవితంలో చాలా కట్టుబాట్లున్నాయి

"మనిషిగా పుట్టిన తర్వాత మంచిగా, నీతిగా బ్రతికితేనే జీవితానికి అర్థం కానీ, బరి తెగించేస్తే అర్థం ఏముంది?" అనే వాడు

మనిషితోబాటే మనసూ పెరగటం మనిషికి గుర్తింపు శంకరంలో అది నిండుగా వుంది అలాంటివాడి జీవి తంలో పువ్వులే వికసించాలని అనుకొనే వాడ్ని

రమ్మీ ఆడటం, కాక్ టైల్ తో గొంతు తడుపుకోవటం నాకు యిష్టమైతే 'షా' నూ మిల్టన్నూ చదవటం వాడికిష్టం

వాడు నాకు బావ!

లత నాకు చిన్నాన్న కూతురు

* * *

స్కూటర్ ను కాంపౌండులో పార్క్ చేసి, కాలింగ్ బెల్ నొక్కాను లత తలుపు తెరిచింది, నా వంక చూస్తూనే నుంచుంది

"శంకరం ఏడీ?"

"లోపలికి వచ్చి కూర్చో కాఫీ తెస్తాను "

నేను మాట్లాడేలోపలే వెళ్ళిపోయింది సోఫాలో కూర్చొని సిగరెట్ వెలిగిం చాను లత వచ్చింది కప్ అందుకొని నెమ్మదిగా కాఫీ సిప్ చేస్తున్నాను

" ఎలా చెప్పాలో తెలీకుండావుంది ఈ రెండు రోజులూ ఆలోచించి, నీకు చెప్పాలనే నిర్ణయాని కొచ్చాను" చూస్తోంది నా వంక

—లతలో హుషారు లేదు మనిషి కొంచెంగా మానసికంగా నలిగినట్లు కన పడుతోంది

లత అంది—

" రెండు వారాల్ని చాలా కష్టంగా గడిపాను చిరంజీవీ! శంకరం తాగి అర్ధ రాత్రపుడు యింటికొస్తున్నాడు పేకాటలో మునిగి తేలుతున్నాడు మునుపటి మనిషి కాదు యిపుడు పూర్తిగా మారేడు " కంఠం వణుకుతోంది

వీళ్ళ కధకు ముగింపు చాలా సుళువు నాకు ఎప్పుడూ కానీ, ఇప్పుడు అలా అనిపించటం లేదు, శంకరం మనస్తత్వం

పూర్తిగా తెల్సు నాకు లత మాటలు నమ్మశక్యం కాకుండా వున్నాయి

లత కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

వాడు జాలీగా బ్రతకడం తెలీని వెధవ జీవితాన్ని అనుభవించటం అనే మాటకు వాడి అర్థం వేరు, వాడి పరిధి లతతో, యింటికాంపౌండ్‌తో, ఆఫీసుతో ముడి పడి భద్రంగా వుంది అలాంటివారు యిలా తయారయ్యాడంటే ఆశ్చర్యం గానూ, బాధగానూ వుంది. యీ విష యంలో వాడికి నచ్చచెప్పేటంతటి చనువూ స్నేహం నాకున్నాయి

"వాడి మనసును యీ యింటి కాంపౌండ్‌లో కట్టిపడేసే బాధ్యత నాది సరేనా?"

నవ్వింది లత! బలవంతంగా నవ్వి నట్లు పసిగట్టేశాను

"జానకి ఉత్తరం వ్రాసిందా?" అడిగింది

"పుట్టింట్లో మంచం ఎక్కి రెస్టు తీసుకొంటుంది, పాపతో వస్తానని వ్రాసింది"

"ఏం? పాప అంటుంది? బాబు కావాలని ఆరాటపడేదిగా"

"దానికి నమ్మకాలు చాలా వున్నాయి అదిఅనుకొన్నది జరగదని దాని నమ్మకం అందుకనే పాప అని వ్రాసింది ఉత్తరంలో

నవ్వి, అంది—

"భలే వాడివే!"

* * *

యూనివర్శిటీ మెట్లెక్కేసి-విడిపోయే ముందు పార్టీ చేసుకొన్నాం లిక్కర్స్‌తో మేము గొంతు తడుపుకుంటూ రమ్మీ మేము ఆడితే, సోడా తాగేసి, మిల్టన్ని చదువుతూ కూర్చున్నాడు 'బోర్ కొడు తోంది, నువ్వూ రమ్మీ ఆడరా' అంటే, 'నేను ఆడనుగానీ మీకు బోర్‌గా వుంటే 'షా'ను చదువుతాను వినండి' అన్నాడు. సిగరెట్ ఆఫర్ చేస్తే, తీసుకొని వెలి గించలేదు

శంకరం యిపుడు మారేడు ఎలా నమ్మటం?

నాలుగయిదు క్లబ్బులు తిరిగిన తర్వాత వాడ్ని పట్టుకోగలిగాను

వాడి చేతిలో పేక ముక్కలున్నాయి సిగరెట్ నోటిలో నిర్లక్ష్యంగా వెలుగు తూంది

చూశాడు నన్ను యిబ్బందిగామొహం పెట్టి, అన్నాడు—

"చూడూ హేండ్ మంచి రైజ్‌లో వుంది లేస్తే అదృష్టం వెనక్కి తిరిగి బోర్లా పడొచ్చు బై ది బై యితను మీరు " పరిచయం చేశాడు

అందరికీ విష్ చేశాను

"వీడిపేరు చిరంజీవి, రమ్మీ గొప్పగా ఆడతాడు కథలు అంతకంటే బాగా వ్రాస్తాడు నువ్వూ కూర్చోరాదూ, తర్వాత కలసి వెళ్దాం " ఆగాడు


"కోఠీలో ఒక ఫ్రెండ్‌ను కలుస్తానని మాటిచ్చాను తర్వాత యింటి కెళతాను. నీకోసం ఎదురు చూడమంటావా!"

తలూపాడు

క్లబ్‌నుండి బైట పడ్డాను

* * *

టైం పది దాటింది నిద్రపట్టకుండా వుంది ఆకలిగా వుంది భోజనం చెయ్య




ని గుర్తొచ్చింది బైటకు వెళ్ళి తినా
ఠే బద్ధకంగా వుంది వాడి అడుగుల
ప్పుడుకు ఎదురు చూస్తూ వున్నాను
తలుపు బాదుతున్న చప్పుడుకు మెల
వచ్చింది ఎప్పుడు నిద్రపోయానో
దు బెడ్‌రూంలో మిల్కీబల్బ్ వెలుగు
నే వుంది టైం చూశాను పన్నెండు
పది నిముషాలు వెళ్ళి తలుపు
చను

శంకరం నుంచొన్నాడు నన్ను చూచి
తూలుతూ నడుస్తూ వెళ్ళి సోఫా
కూర్చున్నాడు విస్కీ వాసన వాడు
డు

సిగరెట్ పాకెట్ తీసి ఆఫర్ చేశాడు
స్తున్నాను వాడి వంక నవ్వి చెయ్యి
క్క తీసుకొని, సిగరెట్ అంటించు
టూ అన్నాడు—

"మేనర్స్ తెలీని వెధవ్వి నువ్వు
బై నాతో చెప్పాల్సిన విషయం
ఏమిటో చెప్పు వింటాను"

"నీ ప్రవర్తన అసభ్యంగా వుంది"

నిర్లక్ష్యంగా నవ్వి, అన్నాడు—

"ఈ మాటకేనా, యింతదాకా రప్పించావ్? క్లబ్బులోనే అనేస్తే పోయేదిగా."

"లత నీ గూర్చి ఎంతగా వర్రీ పడి పోతుందో తెల్సుగా"

నవ్వేడు

"చూడు చిరంజీవీ! మనిషి ఎప్పుడూ నవ్వుతూ రోజుల్ని నడిపించినా, ఎప్పుడూ ఏడుస్తూ రోజుల్ని నెట్టేసినా వెరైటీ లేదు ఎడ్వెంచరూ లేదు ఎర్ ఎ ఛేంజ్ లతను ఏడవనీ"

"చాలా దుర్మార్గంగా మాట్లాడుతున్నావు నువ్వు"

"స్టాపిట్! యీ వెధవ కబుర్లు కథల్లో వ్రాసుకో నేను వెళతాను"

"నువ్వు చెడిపోయావ్ నేను చెప్పే మాటలు తలకెక్కవని తెల్సు నాకు"

అన్నాను కంఠంలో కోపాన్ని చూపుతూ

"నీకంటేనా ?"

తల తిరిగింది నాకు వచ్చే కోపాన్ని కంట్రోల్ చేసుకొంటూ అన్నాను—

"నేను చెడ్డాను వొప్పుకుంటాను చిన్నప్పటినుంచీ అలానే నడిచాను యిప్పుడూ నడుస్తున్నాను మరి నీ విషయం వేరు"

"నువ్వు చిన్నప్పటినుంచీ జీవితాన్ని మజా చెయ్యటం నేర్చుకున్నావ్ ఇప్పుడు నేను తెలుసుకొని మజా చేస్తున్నాను" చాలా స్పష్టంగా మాట్లాడాడు

"యిలా మనిషిలో హఠాత్తుగా మార్పు రావటంతో చాలా ఇబ్బందులున్నాయ్ నా మాట విను వెనకటి శంకరంలానే బ్రతుకు నువ్వు"

నవ్వుతూ మెలికలు తిరిగాడు. తర్వాత ఆయాసపడ్డాడు వెనక్కి జారగిలబడి మాట్లాడాడు—

"మునుపటి శంకరం నీకు బుద్ధావతారంలా కనపడ్డాడు ఇడియట్‌లా కనపడ్డాడు ఇప్పటి శంకరం దుర్మార్గుడిగా చెడిపోయినవాడిలా కనపడుతున్నాడు రియల్లీ ఐ పి టీ యూ"

"నువ్వు నా స్నేహితుడివి నీకు చెప్పే చనువూ, స్వాతంత్ర్యతా నాకు వున్నాయని ఒప్పుకుంటావుగా?"

లేచి నుంచున్నాడు వాడి కళ్ళల్లోని తీక్షత నన్ను మాడ్చి మసి చెయ్యాలని చూస్తోంది

" నా పెళ్ళాం తగువులూ, నా తగువులూ నువ్వు తీర్చటానికి నేను ఒప్పుకొన్నందుకేగా యిలా మాట్లాడుతున్నావ్? సిల్లీ అప్పుడే నిన్ను గెంటెయ్యాల్సింది రియల్లీ టూమచ్"

నా కళ్ళముందు వాడు గిరగిరా తిరుగుతున్నట్లుగా వుంది వాడి మాటలు న నుండి దూసుకుపోతున్నాయ్

"నీ గూర్చి ఎప్పుడైనా ఆలోచించావా? మడి, పట్టబంధలూ అంటూ పారాలు చెప్తున్నావ్ ఒరేయ్ నువ్వె లాంటి వేషాలు వేసినా, నేనెపుడయినా నీకు పారాలు చెప్పానా? కేరమ్, రమ్మీ, రొమాన్స్ నాకు తెల్సినా ఎపుడైనా నీ మీద అధికారం చెలాయించానా నేను? నువ్వే చెప్పు"

నా మెదడులో గుండు సూదులు గుచ్చుతున్నంతటి బాధ. నరాలు తెగిపోతున్నాయి నాలో.

"నీ పరిధిని నువ్వే దాటుతున్నావ్ నా పెళ్ళానికి అన్నయ్యవనేగా నీ తెగింపు? అతను ఎక్కడికయినాపోయి వూరేగమను నీ గూర్చి నువ్వు తెల్సుకొని, తర్వాత ప్రజలకు పారాలు చెప్పు వై."

వాడు గుమ్మం దాటడం వినపడుతూనే వుంది వాడి మాటలు యింకా చెవుల్లో గింగురుమంటున్నాయి

నిజంగానే వాడికి నీతులు చెప్పే అర్హతలేదు నాలో తల బద్దలైపోతోంది చలి, జ్వరం వచ్చిన వాడిలా శరీరం వణుకుతోంది

ప్రతివాడిలోనూ ఎప్పుడో ఒకప్పుడు మార్పు రావడం సహజం కానీ, యిలా హఠాత్తుగా ఒక్కసారే మార్పు రావటం మనస్సు మీద దెబ్బ తీస్తుంది అప్పుడు మట్టిలో కల్సిపోయినవాడితో సమానం.



సీరియస్ హాస్యమా! తెలుగు చలన చిత్రరంగంలో హాస్యాన్ని కొత్త ఎత్తులకు తీసికెళ్ళిన నాగభూషణం, రాజబాబులు సీరియస్‌గా వున్న కారణమేమిటిదో! పి. ఏ. పి. వారి "అల్లుడొచ్చాడు" లోనిదీ దృశ్యం. ప్రత్యగాత్మ దర్శకుడు. ఏ. వి. సుబ్బారావు నిర్మాత.

నేను ఎరిగిన శంకరం యిపుడు వాడు కాదు.

నేను పూర్తిగా బరి తెగించిన వెధవనే జానకిని మోసం చేస్తున్నాను నన్ను నేను మోసం చేసుకుంటున్నాను నాలో పూర్తిగా దగా, వంచనా, నటన

నా మనస్సు మీద తిరగబడతాను వెధవ మనస్సు మారాం చేస్తోంది యుద్ధం చేస్తాను వాడైన వంకీ కత్తితో ముక్కలుగా నరికేస్తాను చుట్టూ చిక్కటి రక్తం'

తల నిండా ఆలోచనలు తల తిరుగుతోంది

కళ్ళు మూసేసుకున్నాను

* * *

ఇవ్వాళే తిరగగలుగుతున్నాను యీ వారం రోజులూ జ్వరం పూర్తిగా తినేసింది మందులు తినేసాయి డాక్టరూ తిన్నాడు నన్ను.

నా కళ్ళు తెరిపించాడా?


లత ఎలా వుందో ఇంట్లో? శంకరం అసలు వెళ్ళాడో, లేదో?

జానకికి లెటర్ డ్రాప్ చెయ్యాలి 'ఆరోగ్యం జాగ్రత్త' అని వ్రాయాలి. 'పాప పుట్టగానే టెలిగ్రాం ఇవ్వు వస్తాను' అని వ్రాయాలి

ఆశ్చర్యపడుతుంది

"ఫూల్‌ని జానకీ నిన్ను కష్టపెట్టేశాను నీ మనస్సును తినేశాను మారాను నిజంగా మారాను" చెప్పాలి జానికి నవ్వును, కళ్ళల్లో మెరుపునూ చూస్తాడు తను

మరి, యీ ముప్పై ఏళ్ళ జీవితం తప్పుల్ని సరిదిద్దుకోవటం ఒక్కసారే సాధ్యం అవుతుందా? మనస్సు కోతి లాంటిది మళ్ళీ మళ్ళీ తిరగబడితే?



యీ క్షణం నుంచే అనుమానం'

అనుమానాన్ని మనస్సులోంచి పెళ్ళగించి బైటకు విసిరేయాలి వెధవ కోరి కల్ని దూరంగా విసిరేస్తాను

జానకి ఏం చేస్తుందో?

తను ఎన్నోసార్లు మాటలతో మభ్య పెట్టేడు నమ్మి తర్వాత నమ్మటం మానేసింది యీ తఫా, నిజంగా తన మనస్సులోని మాటను బైటకు చెప్తాడు

"నిజం, నిజం జానకీ' ఐ హేవ్ ఆల్ రెడీ టోల్డు గుడ్ బై టు రమ్ రమ్మీ "

నమ్ముతుందో లేదో? తనే జానకి నమ్మకాల్ని చాలా సార్లు తినేశాడు రోజులు నడుస్తాయి నడిచేసిన రోజుల్ని చూచి జానకి తప్పకుండా నమ్ముతుంది

లత పాపం బెదిరిపోయింది కళ్ళల్లో నీళ్ళు కనబడుతున్నాయి ఏడుస్తోంది సన్నగా

లతను శంకరం బాధ పెట్టేస్తున్నాడు అందమైన లత మనస్సును ముళ్ళతో గుచ్చేస్తున్నాడు' రాక్షసుడు.

శంకరం జీవితంలో మల్లెలు వికసించటం లేదు తుమ్మ ముళ్లు పొడుచుకొస్తున్నాయి వాటిని నరకటానికి యిప్పుడు నాకు అర్హత వుందంటే ఒప్పుకుంటాడా?

ఏమో—

*   *   *

స్కూటర్‌ని పార్క్ చేశాను మేడ మెట్లెక్కి కాలింగ్ బెల్ నొక్కాను

"కమిన్ " లత గొంతు

డోర్‌ని త్రోశాను బార్లా తెరుచుకొంది

లతనూ, శంకరాన్నీ చూశాను

ఇద్దరూ టీపాయ్‌కి అటూ ఇటూ కూర్చొనున్నారు చెస్‌బోర్డు మధ్యలో వుంది, చనిపోయిన పావులు ప్రక్కగా పడివున్నాయి

శంకరం నవ్వేడు

లత నవ్వింది నవ్వుతూనే చూస్తోంది నా వంక'

శంకరం నవ్వును ఆపేసి అన్నాడు—

"రారా లోపలికి క్విక్ రారా ఇడియట్'"

నా అడుగుల శబ్దం నాకే విన్పిస్తోంది వాళ్ళిద్దరికీ దగ్గరవుతున్నాను

"చాలా చిక్కావు చిరంజీవీ వదిన వచ్చేదాకా నువ్వూ ఇక్కడే వుండిపోకూడదూ?" లత అంది

నవ్వేను ★